## ప్రతిబింబం.. ప్రకృతి చుంబనం

భానుడి కిరణాల కౌగిట్లో స్వర్ణకాంతులతో మెరిసిపోయే గిరి శిఖరాలు. వాటి పాదాల చెంత నిశ్చలంగా ఉన్న జలసిరి. ఆ తటాకం ఒడ్డున చుట్టూ చెట్టాపట్టాల్ వేసుకున్న పైన్ చెట్ల వరుసలు. నిదరోయినట్టున్న ఈ కొలను నీటిని ప్రకృతి చుంబించిందేమో! నేల మీది సిత్రాలే కాదు, నింగి హంగునూ హత్తుకుని మత్తు గొలుపుతున్నది. రవివర్మకు కూడా అందని ఈ ప్రకృతి అందం.. కెనడాలోని బ్యాన్ఫ్ నేషనల్ పార్క్‌లోనిది.

